క్లుప్తంగా

బాధితుడికి మొబైల్ ఫోన్ అప్పగింత



రాయపర్తి: బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సేకరించి బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై దేశిని విజయ్‌కుమార్ తెలిపారు. మండలకేంద్రానికి చెందిన మచ్చ సత్యం గత నెల 10న తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ క్ర మంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ టెక్నాలజీతో సిగ్నల్స్ ద్వారా ఫోన్‌ను గుర్తించి సేకరించి బాధితుడికి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు తూళ్ల సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



సంగెం: మండలంలోని రామచంద్రాపురం, తిమ్మాపూర్ గ్రామాల కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి సోమవారం తెలిపారు. రామచంద్రాపురం అధ్యక్షుడిగా ఈక భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడుతబోయిన ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా వేల్పుల నర్సెల్లు, బొమ్మగాని బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా మారబోయిన రవిలను ఎన్నుకున్నారు. తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షుడిగా దబ్బెట సారంగపాణి, ఉపాధ్యక్షులుగా ఉడుత అనిల్, వేల్పుల రాజు, యూత్ అధ్యక్షుడిగా పరికి దీపక్, ఉపాధ్యక్షుడు దబ్బెట రాజులతో పాటుగా పలువురి ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, గవిచర్ల ఎంపీటీసీ సంపత్‌రెడ్డి, రామచంద్రాపురం ఎంపీటీసీ చిదురాల రజితరాజు పాల్గొన్నారు.

కరాటే చాంపియన్‌షిప్‌లో విద్యార్థి ప్రతిభ



నర్సంపేట : ఖమ్మం జిల్లాలోని వర్తక సంఘం భవనంలో సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డూ అకాడమీ ఇండియా వారు నిర్వహించిన 27వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో పట్టణంలోని మదర్స్‌ల్యాండ్ హైస్కూల్ విద్యార్థి మొగులోజు విఘ్నేశ్వరచారి 15 ఏళ్ల బాలల విభాగంలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని సాధించారు. కరాటే మాస్టర్ షేక్ జానీ, విఘ్నేశ్వరచారిని ప్రముఖ సినీ నటుడు సుమన్ అభినందించి బంగారు పతకం, కరాటే ట్రోఫీని అందజేశారు. సోమవారం పాఠశాల చైర్మన్ పి.రమేష్, ప్రిన్సిపాల్ నవితలు వారిని అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి కరాటే చాంపియన్‌షిప్‌లలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



కనకమ్మ (ఫైల్)

నర్సంపేట రూరల్ : అనారోగ్యంతో శతాధిక వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని మహేశ్వరం శివారు అమృతండాలో సోమవారం చోటుచేసుకుంది. మహేశ్వరం గ్రామ శివారు అమృతండాకు చెందిన గుగులోతు కనకమ్మ (110) మృతి చెందింది. కనకమ్మకు ఆరుగురు కుమారులు, ఒక కుమార్తె జన్మించారు. అందరు మృతి చెందగా ఒక కుమారుడు మాత్రమే ఉన్నాడు.

బీజేపీలో చేరిక



సంగెం: మండలంలోని షాపూర్ 4వ వార్డు సభ్యురాలు పేరాల రాజమ్మ, మాజీ వార్డు సభ్యురాలు రాయబారపు సాగరికలతో పాటుగా 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి బీజేపీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి తెలిపారు. సోమవారం వారికి బీజేపీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షకార్యదర్శులు అల్లం కుమారస్వామి, సట్ల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకు

'సాక్షి స్పెల్‌బీ' దోహదం



స్పెల్‌బీ పరీక్ష రాస్తున్న షైన్ హైస్కూల్ విద్యార్థులు



స్పెల్ బీ పరీక్ష రాస్తున్న రామన్ హైస్కూల్ విద్యార్థులు

హన్మకొండ: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు 'సాక్షి స్పెల్‌బీ' ఎంతగానో దోహదపడుతుందని సాక్షి దినపత్రిక వరంగల్ యూనిట్ బ్రాంచీ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. సాక్షి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భవిష్య హైస్కూల్, షైన్‌గ్రూప్ ఆఫ్ స్కూల్స్, తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్, సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్, రామన్ హైస్కూల్, స్టాండర్డ్ హైస్కూళ్లలో స్పెల్ బీ ప్రాథమిక స్థాయి పరీక్షను సోమవారం నిర్వహించారు. ఈ పరీక్షకు పలు పాఠశాలల నుంచి పలువురు విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభా పాటవాలను పరీక్షించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో పాల్గొనాలనే ఆసక్తి గల విద్యార్థులు 95055 14424 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఇన్‌చార్జ్ గడ్డం రాజిరెడ్డి, ఈవెంట్స్ మేనేజర్ ఎన్.సుమన్ గుప్తా, ఎడిషన్ ఇన్‌చార్జ్ లింగయ్య, సాక్షి బృందం సభ్యులు పాల్గొన్నారు. కాగా, స్పెల్‌బీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు తమ అభిప్రాయాలను సాక్షితో పంచుకున్నారు.

జిల్లా స్థాయి పోటీల కోసం ప్రయత్నిస్తా..



సాక్షి ప్రాథమిక స్థాయి స్పెల్‌బీ పోటీ పరీక్షలో పాల్గొన్న అనుభవంతో జిల్లా స్థాయిలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తా. సాక్షి దినపత్రిక నిర్వహిస్తున్న స్పెల్ బీ పరీక్షల్లో పాల్గొనడంతో పోటీ పరీక్షలంటే భయం పోయింది.

– ఆరాధ్య, 7వ తరగతి, బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్

మొదటిసారి పరీక్ష రాశా..



సాక్షి స్పెల్‌బీ పరీక్షను తొలిసారి రాశాను. నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ ప్రాథమిక పరీక్షలో నెగ్గి జిల్లా స్థాయికి ఎంపిక అవుతాననే నమ్మకం కూడా ఉంది. ఇలాంటి పరీక్ష నిర్వహించినందుకు సాక్షికి కృతజ్ఞతలు.

– అద్వైత్, 4వ తరగతి, స్టాండర్డ్ హైస్కూల్

ప్రతీ విషయంపై పట్టు



సాక్షి స్పెల్‌బీ పరీక్ష రాయడం వల్ల కొత్త విషయాలు తెలిశాయి. ప్రతీ విషయంపై పట్టు ఎలా సాధించాలో అవగతం అయింది. భవిష్యత్‌లో పోటీ పరీక్షలు, ఉన్నత చదువులకు ఈ పరీక్ష ఎంతగానో దోహదపడుతుంది.

– రితుష్నా రెడ్డి, 3వ తరగతి, సెయింట్ పీటర్స్ స్కూల్

ఆంగ్లమంటే భయం పోతుంది



ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల ఆంగ్లమంటే భయం పోతుంది. సాక్షి స్పెల్‌బీ పరీక్ష సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపయోగపడుతుంది. విద్యార్థులకు ఎంతగానో దోదహపడుతుంది.

– గయాసుద్దీన్, 6వ తరగతి, షైన్ హైస్కూల్

పరీక్షతో ఉత్సాహం పెరిగింది



సమాజంలో పోటీ అనేది ఏ స్థాయిలో ఉంటుందో స్పెల్‌బీ ద్వారా అర్థం అయింది. పైస్థాయిలోకి చేరుకుంటే ఉత్సాహం పెరిగి మరింత శ్రద్ధ పెట్టేందుకు వీలు అవుతుంది. మంచి ఫలితం సాధించేందుకు బాగా కష్టపడాలి.

– సమన్వి, 4వ తరగతి, తాళ్ల పద్మావతి స్కూల్

తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు..



స్పెల్‌బీ పరీక్షల్లాంటివి రాయడం వల్ల మంచి భవిష్యత్ ఉంటుందని నమ్మకం. ఆ నమ్మకంతో మా తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. ఇలాంటి పరీక్షల వలన ఇంగ్లిష్ నేర్చుకోవాలనే ఉత్సాహం కూడా పెరుగుతుంది.

– అనన్య 9వ తరగతి, భవిష్య హైస్కూల్

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



నర్సంపేట : గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుదర్శన్‌రెడ్డి

దుగ్గొండి: మండలంలోని తొగర్రాయికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు కాట్ల యాకయ్య, మాజీ వార్డు సభ్యుడు నెల్లుట్ల యాకయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు బుసాని శివరాజు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ తుమ్మలపెల్లి మహేందర్, యార శ్రీనివాస్ పాల్గొన్నారు.

నర్సంపేట: మండలంలోని రాజేశ్వర్‌నగర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పెద్ది గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని జింకురాంతండాలో కాంగ్రెస్‌కు చెందిన మాలోతు సోమ్లా, మాలోతు యాకు, మహేందర్, లక్ష్మణ్, గోపాల్, భూక్య సోమ్లా, భూక్య గణేష్‌లు బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్‌రెడ్డి, కొండూరు, జింకురాంతండాల సర్పంచ్‌లు కక్ర సరితరవీందర్‌రెడ్డి, సుందర్‌నాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు ధూమ్‌సింగ్, దేవేందర్, ఠాకూర్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం



గీసుకొండ : మండలంలోని చంద్రయ్యపల్లిలో అక్రమంగా నిల్వ చేసి విక్రయించడానికి సిద్ధం చేసిన మద్యం బాటిళ్లను సోమవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. గోపతి కుమారస్వామి తన కిరాణం షాపులో నిల్వ చేసిన ఈ మద్యం బాటిళ్ల విలువ రూ.9,600 ఉండగా, తదుపరి చర్యల నిమిత్తం గీసుకొండ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి.రమేష్ తెలిపారు. దాడుల్లో ఎస్సై లవన్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

'పెద్ది' వాహనం తనిఖీ



ఖానాపురం: నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వాహనాన్ని మండలంలోని మంగళవారిపేటలో చెక్‌పోస్ట్ వద్ద సోమవారం రాత్రి సీఐ కిషన్ తనిఖీ చేశారు. పలు గ్రామాల్లో ప్రచారానికి వెళ్తున్న ఆయన వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనంలో ఉన్న వస్తువులు, బ్యాగులు పరిశీలించారు. ఎలాంటి నగదు లభించక పోవడంతో వదిలేశారు.

ఎంసీపీఐ ర్యాలీ

హన్మకొండ: ఎంసీపీఐ (యూ) వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం నాగార్జున సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ వేసేందుకు వేయిస్తంభాల గుడి నుంచి హనుమకొండలోని ఆర్‌డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, గోనె కుమారస్వామి, ఎన్ రెడ్డి.హంసారెడ్డి, పెద్దారపు రమేష్, మాస్ సావిత్రి, నీల రవీందర్, నర్ర ప్రతాప్, కన్నం మొగిలి, వంగల రాగసుధ, కనకం సంధ్య, వెంకన్న, భద్రయ్య, కుమారస్వామి, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



దుగ్గొండి : కాంగ్రెస్‌లో చేరిన వారితో దొంతి

నర్సంపేట: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం వల్లబ్‌నగర్ 3వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పలువురు, నల్లబెల్లి మండలం నందిగామ, ఖానాపురం మండలం కీర్యాతండా, చెన్నారావుపేట మండలం గొల్లబామతండా, చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరారు.

దుగ్గొండి: తొగర్రాయికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలోకి ఆహ్వానించారు.

వర్ధన్నపేట: మండలంలోని దమ్మన్నపేటలో వివిధ పార్టీలకు చెందిన వందలాది మంది కార్యకర్తలు వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. సోమవారం నాగరాజు ఆధ్వర్యంలో వందల సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన వారు చేరడంతో పాటు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

రాంచంద్రునాయక్‌కే డోర్నకల్

- కాంగ్రెస్ మూడో జాబితాలో అభ్యర్థిత్వం



సాక్షి, మహబూబాబాద్: కాంగ్రెస్ పార్టీలో ఉత్కంఠకు తెరపడింది. సోమవారం రాత్రి ఆ పార్టీ విడుదల చేసిన 16 మంది జాబితాలో డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ పేరు ఖరారు చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన రాంచంద్రునాయక్‌కే ప్రస్తుతం టికెట్ వస్తుందని అందరూ భావించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మొదటి రెండు జాబితాల్లో కాంగ్రెస్ డోర్నకల్ టికెట్‌ను ఖరారు చేయలేదు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ప్రచారంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం అభ్యర్థి ప్రకటనలో జాప్యం చేసింది. దీంతో టికెట్ ఎవరికి వస్తుందోననే ఉత్కంఠ పార్టీ శ్రేణుల్లో నెలకొంది. మొదటి నుంచి డోర్నకల్‌లో రాంచంద్రునాయక్, నెహ్రూనాయక్ పేర్లు వినిపించగా.. మధ్యలో భూపాల్‌నాయక్ తెరపైకి వచ్చారు. కాగా మానుకోట టికెట్ ఆశించి భంగపడిన బలరాంనాయక్, బెల్లయ్య నాయక్ సైతం పోటీపడుతున్నారనే వార్తలు ఇటీవల వచ్చాయి. సోమవారం రాత్రి విడుదల చేసిన జాబితాలో రాంచంద్రునాయక్ పేరు ఫైనల్ కావడంతో ఉత్కంఠకు తెరపడింది. కాగా జిల్లాలోని రెండు నియోజవర్గాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో ప్రచారం మరింత ముమ్మరం చేయనున్నారు.

బయోడేటా:
పేరు: డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్
తల్లిదండ్రులు: రాములు, మారోని బాయి
భార్య: డాక్టర్ ప్రమీల
కుమారులు: శివతరుణ్, శివసాకేత్
పుట్టిన తేది:06–07–1974
స్వస్థలం: సర్పంచ్ తండా, బొమ్మకల్లు గ్రామ పంచాయతీ, పెద్దవంగర మండలం, మహబూబాబాద్ జిల్లా

నియోజకవర్గాల్లో ప్రచార హోరు

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆయా నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో, ఆయా గ్రామాల్లో పార్టీ అభ్యర్థులు తమ ప్రచారాలను ముమ్మరం చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సు దర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ప్రచార కార్యక్రమల్లో పాల్గొన్నారు. అలాగే పరకాల నియోజకవర్గంలోని బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి పగిడాల కాళీప్రసాద్ మండల కేంద్రాలు, వివిధ గ్రామాల్లో తమ ప్రచారాలను ముమ్మరం చేశారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గంలో అరూరి రమేష్, కేఆర్ నాగరాజు, కొండేటి, శ్రీధర్‌లు ప్రచారాల్లో పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మామిడాల యశస్వినిరెడ్డి, లేగ రాంమోహన్‌రెడ్డిలు ప్రచారాల్లో పాల్గొన్నారు. అభ్యర్థుల వెంట ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, ముఖ్య నా యకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

మేడిగడ్డ అవినీతిలో మామ అల్లుళ్ల పాత్ర

- బీజేపీ పరకాలనియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి



మాట్లాడుతున్న విజయ్‌చందర్‌రెడ్డి, నాయకులు

గీసుకొండ: మేడిగడ్డ బ్యారేజీ డిజైన్, నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవినీతిలో మామ అల్లుళ్ల పాత్ర ఉందని, దీనికి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు బాధ్యత వహించాలని బీజేపీ పరకాల నియోజవకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మరియపురం సమీపంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మా ట్లాడారు. పీఎం మోదీ బీజేపీ అధికారంలోకి వస్తే బీ సీని రాష్ట్రంలో సీఎం చేస్తానని ప్రకటించడం బడుగు బలహీనవర్గాలపై ఉన్న మమకారంతోనే అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగే మోదీ బీసీ ఆత్మీయ సమ్మేళనాన్ని బీజేపీ కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దళితులను అన్ని రకాలుగా నిండా మోసం చేసిన ఘ నత సీఎం కేసీఆర్‌దే అన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గట్టికొప్పుల రాంబాబు, సీనియర్ నాయకులు దేవు సాంబయ్య, మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జానవిక్రం, రాష్ట్ర, జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్, ముల్క ప్రసాద్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రవి, ప్రవీణ్, నారాయణ రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలి

మడికొండ: రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని ఏఐసీసీ మాజీ సభ్యుడు బక్క జడ్సన్ డిమాండ్ చేశారు. ఈమేరకు మడికొండ పోలీసులకు సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో ఏర్పాటు చేస్తున్న ఫాక్స్ కాన్ కంపెనీకి కేటీఆర్ భూమి పూజ చేశారని చెప్పారు. పరిశ్రమ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం 196 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. అయితే భూములు, నిధులను కాజేయడానికి ప్రభుత్వం నాటకం ఆడుతోందని ఆరోపించారు. దీనిపై ద ర్యాప్తు చేయాలని సీబీఐని కోరినట్లు జడ్సన్ తెలిపారు.

ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

- టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రంజిత్‌రెడ్డి

నెక్కొండ: అమలుకు నోచుకోని హామీలతో ఇంతకాలం పబ్బం గడిపిన కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్లవాడలో సోమవారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొ మాట్లాడారు. ప్రచారం కోసం వచ్చే అధికార పార్టీ నాయకులను ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించాలని సూచించారు. అనంతరం పలువురు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఆయన స్వాగతించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, నాయకులు శంకర్, శ్రీనివాస్, భిక్షపతి, కొమురయ్య, శంకర్, హుస్సేన్‌నాయక్, బారాజు, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



దీపపు బుడ్లను పంపిణీ చేస్తున్న గోశాల ప్రతినిధులు

రాయపర్తి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని పశువైద్యాధికారి డాక్టర్ శృతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ పశువైద్యశాల ప్రాంతంలో పలువురికి శివశక్తి గోశాల ఆధ్వర్యంలో ఆవుపేడతో తయారు చేయించిన దీపపుబుడ్లను పంపిణీ చేశారు. తెలంగాణ గోశాలల ఫెడరేషన్ ఆధ్వర్యంలో దీపావళి పండగను దృష్టిలో ఉంచుకొని ఆవుపేడతో దీపపు బుడ్లను తయారు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం పశువైద్యాధికారి మాట్లాడుతూ గోవుల పేడతో రాఖీలను తయారు చేసి పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ గణేష్, గోశాల ప్రతినిధి భాస్కర్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



రాజు (ఫైల్)

సంగెం: అనారోగ్యం బాధ తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని గవిచర్లకు చెందిన ముడిదేని రాజు(36) తాపీమేస్త్రికి అదే గ్రా మానికి చెందిన మమతతో 2009లో ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఒక కొడుకు, కూతురు జన్మించారు. 20 రోజుల క్రితం రాజుకు నోరు లోపలి భాగంలో అనారోగ్యానికి గురి కాగా ఎంజీఎంలో చికిత్స చేయించినప్పటికీ తగ్గలేదు. బాధను తట్టుకోలేక అక్టోబర్ 28న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వాంతులు చేసుకుంటున్న రాజును భార్య మమత, గ్రామానికి చెందిన వేల్పుల సాయిరాం మోటార్ సైకిల్‌పై ఎంజీఎంకు తరలించి చికిత్స చేయిస్తుండగా సోమవారం మృతి చెందాడు. మృతుని భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. భరత్ తెలిపారు.

వృద్ధురాలి అదృశ్యం



రాధమ్మ(ఫైల్)

గీసుకొండ: గ్రేటర్ పరిధిలోని 16వ డివిజన్ కీర్తినగర్‌లో ఆకుల రాధమ్మ (71) ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఆమె కుమారుడు రామారావు సోమవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మతిస్థిమితం లేని ఆమె ఆదివారం తన ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా బయటకు వెళ్లిపోయిందన్నారు. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు. వృద్ధురాలి కు మారుడి ఫిర్యా దు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

కేయూలో కొండచిలువల సంచారం



కేయూలో ప్రత్యక్షమైన కొండ చిలువ

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిసరాల్లో పలు కొండచిలువలు సంచరిస్తున్నాయి. ఆదివారం రాత్రి ఓ కొండచిలువ క్యాంపస్‌లోని ఫార్మసీ కళాశాల – జియాలజీ విభాగం మధ్యలో సంచరిస్తున్న సమయంలో ప్రొఫెసర్ సమ్మయ్య, పలువురు వాకర్స్ చూశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ హాస్టల్ – క్వార్టర్స్ మధ్యలో కూడా గతంలో కొండ చిలువలు ప్రత్యక్షమయ్యాయి. బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఇలా పలుచోట్ల కొండ చిలువలు సంచరించటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. కొండ చిలువలను అటవీశాఖ అధికారులు గుర్తించి అటవీ ప్రాంతాల్లో వదిలేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎల్బీ కళాశాలలో నెక్ డే

రామన్నపేట: వరంగల్ ములుగు రోడ్డులోని లాల్ బహదూర్ కళాశాలలో పొల్ట్రీ విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన నెక్ డే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డు తినడం వల్ల కలిగే లాభాలను వివరించారు. నెక్ డే జరుపుకోవడానికి గల కారణాలను వివరిస్తూ బీవీ.రావు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, మధుకర్‌రావు పాల్గొన్నారు.